'ఏక్ పోలీస్' విధానం అమలు చేయండి

- తెలంగాణాలో రోడ్డెక్కిన పోలీసుల కుటుంబీకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల భార్యలు రోడ్డెక్కారు. తమ భర్తలతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపిస్తూ నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల జిల్లాల్లో గురువారం ఆందోళనలు చేశారు. శాంతి భద్రతల కోసం రిజర్వుడు పోలీసులు వెట్టి చాకిరి చేస్తున్నా.. వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. 'ఏక్ స్టేట్-ఏక్ పోలీస్' విధానం ఏర్పాటు చేయాలంటూ ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్ గేటు వద్ద 7వ బెటాలియన్‌కు చెందిన పోలీసుల కుటుంబీకులు నిరసన తెలిపారు. ఇదే సమయంలో ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న కెటిఆర్.. పోలీసు కుటుంబ సభ్యులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని వారితో మాట్లాడారు. బెటాలియాన్ పోలీసుల సమస్యలపై తాను అసెంబ్లీలో మాట్లాడతానని హామీ ఇచ్చారు. మంచిర్యాల జిల్లా గుడిపేట్ 13వ బెటాలియన్ ఎదుట పోలీసుల భార్యలు పిల్లలతో కలిసి ధర్నాకు దిగారు. టిజిఎస్‌పి డౌన్ డౌన్, ఏక్ పోలీస్ వ్యవస్థ అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. తమ భర్తలకు పోలీసు విధులు కాకుండా రోజుల తరబడి ఇతర ప్రాంతాల్లో విధులు కేటాయించడంతో కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తోందన్నారు. ఉదయం 5 గంటలకే రోల్ కాల్ ఇవ్వడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. బెటాలియన్ కమాండెంట్ రాములు ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. సిరిసిల్లలోని 17వ బెటాలియన్ వద్ద పోలీసుల భార్యలు ఆందోళన చేశారు. తమ భర్తలను రక్షక భటులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల డిఎస్‌పి చంద్రశేఖర్ రెడ్డి నచ్చజెప్పినా వినకపోవడంతో ధర్నా చేస్తున్న మహిళలను అదుపులోకి తీసుకొని 17వ బెటాలియన్‌కు తరలించారు.

నిజామాబాద్‌లో రహదారిపై బైటాయించి నిరసన తెలుపుతున్న పోలీసుల భార్యలు

బెంగాల్, హర్యానా గెలుపు

హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్-11లో భాగంగా గురువారం జరిగిన పోటీల్లో బెంగాల్ వారియర్స్, హర్యానా స్టీలర్ జట్టు గెలుపొందాయి. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో బెంగాల్ జట్టు 32-29పాయింట్ల తేడాతో యుపి యోధాను చిత్తుచేయగా.. రెండో మ్యాచ్‌లో హర్యానా జట్టు 37-25పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ ప్యాంథర్స్‌ను చిత్తుచేసింది.

తొలిటెస్ట్‌లో దక్షిణాఫ్రికా విజయం

బంగ్లాదేశ్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు

ధాకా: బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో సుదీర్ఘ ఫార్మాట్‌లో 10ఏళ్ల తర్వాత తొలి విజయం సాధించింది. మిర్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఈ టెస్ట్‌లో కగిసో రబడ(3/26, 6/36), కేశవ్ మహరాజ్(3/34, 3/105) సఫారీల గెలుపులో కీలకపాత్ర పోషించారు. అనంతరం బంగ్లా నిర్దేశించిన 105 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా జట్టు 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఎడెన్ మర్కరమ్ సేన రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులకే కుప్పకూలిన ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 307పరుగులు చేసింది. ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్(97) తృటిలో సెంచరీ మిస్ చేసుకోగా... జకీర్ అలీ(58) అర్ధసెంచరీతో రాణించాడు. దీంతో బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో 307 పరుగులకు ఆలౌటయ్యింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా ఓపెనర్లు టోనీ జోర్జి(40), ఎడెన్ మర్కరమ్(20)లు శుభారంభం ఇచ్చారు. ట్రిస్టన్ స్టబ్స్(30 నాటౌట్), డెవిడ్ బడింగ్‌హమ్(12)లు సమయోచితంగా ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చారు. కైల్ వెరెనేకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది.

ప్రజల దృష్టిని మరల్చేందుకే 'ఉక్కు' ప్యాకేజీ ప్రకటనలు : సిఐటియు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఎన్.రామారావు

కార్మికులు, ప్రజల సహకారంతో ఉక్కు పరిరక్షణ ఉద్యమం విజయవంతంగా సాగుతోందని, ప్రజల సహకారాన్ని ఆ ఉద్యమానికి దూరం చేయడం కోసమే విశాఖ ఉక్కు కర్మాగారానికి ప్యాకేజీలు ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తోందని సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1351వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, కార్యకర్తలు, కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల దృష్టిని మరల్చి స్టీల్ ప్లాంట్‌ను తన తాబేదారులకు కట్టబెట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తోందన్నారు. ప్రజలకు ఉక్కు కర్మాగారంపై వాస్తవాలను వివరించి రానున్న కాలంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ నెల 28న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల్లో గందరగోళాన్ని సృష్టిస్తూ విఆర్ఎస్ పేరుతో చేస్తోన్న ప్రచారాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాలకు గండి కొడుతూ యాజమాన్యం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. వేతనాలను సకాలంలో చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందు లు సృష్టిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.గంగాధర్, మొహి ద్దిన్, డిఎస్‌విఎస్.శ్రీనివాస్, కె.బాలశౌరి, కెఆర్‌కె.రాజు, వి.మురళి, రామచంద్ర మూర్తి, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

- మంత్రి రామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత మూడు శాఖల సంయుక్త కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ తెలిపారు. రవాణా, వైద్యారోగ్య, హోంశాఖలు రూపొందించే ఈ కార్యాచరణలో భాగంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. విజయవాడలోని ఓ హోటల్‌లో ఎపి, టిఎస్ బస్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సుల యజమానులు తమవంతు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదం కారణంగా తాను చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రవాణాకు సంబంధించి అమలులో ఉన్న పన్నులను తగ్గించే విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అధికారుల నుంచి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బస్సు యజమానుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విధి విధానాలకు అనుగు ణంగా బస్సులు నడుపుతూ ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు. తెలంగాణ శాఖ అధ్యక్షులు సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. 2+1 స్లీపర్ బస్సులను రిజిస్ట్రేషన్ చేసి ఆల్ ఇండియా పర్మిట్‌కు అవకాశం కల్పించిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

కేసు కొట్టేయండి

- సాక్షి ఎడిటర్

ప్రజాశక్తి-అమరావతి

విజయవాడ వరద సహాయంపై తప్పుడు కథనాన్ని ప్రచురించారంటూ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ సాక్షి పత్రిక ఎడిటర్ వర్రిల్లి మురళి గురువారం రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విజయవాడ పటమట పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ బివిఎల్‌ఎన్ చక్రవర్తి విచారణ జరిపారు. పిటిషనర్ విషయంలో పోలీసులు బిఎన్‌ఎస్‌ఎస్ చట్టంలోని సెక్షన్ 35(3) నిబంధనలను (సిఆర్‌పిసి సెక్షన్ 41ఎ)ను అమలు చేయాలని ఆదేశించారు.

CHANGE OF NAME

I Maddiralla Sreenivasulu Reddy (Old Name), S/o. Maddirala Bayya Reddy, Flat No. 202, Bhavana Vijayam Apartments, Near HDFC Bank, Tadepalli, Guntur District, Andhra Pradesh 522501. Have changed my name to **Maddirala Srinivasulu Reddy** here after My name is known as **Maddirala Srinivasulu Reddy**

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
అమరావతిరోడ్ బ్రాంచి, హిందూ కాలేజి ఆఫ్ ఫార్మశి క్యాంపస్, అమరావతి రోడ్, గుంటూరు. ఫోన్: 0863-2220088, 2220084, Mail: amagun@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, **ఋణగ్రహీత'ల చిరునామా : శ్రీ భావిరెడ్డి వెంకట లెనిన్, తండ్రి: ప్రభాకరరావు,** నివాసం: ఫ్లాట్ నెం.304, శ్రీనివాస పెరల్ అపార్ట్‌మెంట్, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **సహ ఋణగ్రహీత : శ్రీ భావిరెడ్డి నళిని, భర్త: శ్రీ భావిరెడ్డి వెంకట లెనిన్,** నివాసం: ఫ్లాట్ నెం.304, శ్రీనివాస పెరల్ అపార్ట్‌మెంట్, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **తేది. 28-10-2022** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.04-10-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 27,81,973.51 (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై మూడు రూపాయలు మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే)** ప్లస్ **తేది.05-10-2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **04-05-2023** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.04-05-2023 న (సాక్షి : గుంటూరు సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.28-10-2022** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలె ను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

ఆస్తి వివరములు :

షెడ్యూలు-ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్‌డివిజన్, పెదకాకాని యస్ఆర్ఒ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అగతవరప్పాడు గ్రామపంచాయతీ లోని డి.నెం.78/బి నందు ఎ.2.63 సెంట్ల విస్తీర్ణము, డి.నెం.83/1 నందు ఎ.1.43 సెంట్ల విస్తీర్ణము, డి. నెం.77 నందు ఎ.1.18 సెంట్ల విస్తీర్ణము, డి.నెం.78 నందు ఎ.1.95 సెంట్ల విస్తీర్ణము మరియు డి.నెం.83/ఎ1 నందు ఎ.1.43 సెంట్ల విస్తీర్ణము, మొత్తం 5 డి.నెంబర్ల కలుపుకొని ఎ.8.62 సెంట్ల విస్తీర్ణములో ఫ్లాట్ నెంబర్లు 5,5ఎ,6,6ఎ,7,7ఎ లోని 812 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన **"శ్రీ శ్రీనివాస పెరల్"** నందు 2వ అంతస్తులోని డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.304కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.21,22,23 యొక్క స్థలము ఆస్తి -89'.2" అ॥, **దక్షిణం :** ఫ్లాట్ నెం.1 మరియు 2 యొక్క స్థలము ఆస్తి -82'.0" అ॥, **పడమర :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు - 89'.2" అ॥; **ఉత్తరం :** ఫ్లాట్ నెం.8 మరియు 8ఎ యొక్క స్థలము ఆస్తి -82'.0" అ॥.

షెడ్యూలు- బి : షెడ్యూలు-ఎ ఆస్తిలో 812 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన **"శ్రీ శ్రీనివాస పెరల్"** నందు 1042 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని మరియు కారు పార్కింగ్) ప్లింత్ ఏరియా గల 2వ అంతస్తులోని డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.304కు సంబంధించిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 40.6 చ॥గ॥లు లేదా 33.94 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్, **తూర్పు :** ఖాళీప్రదేశం, **పడమర :** ఉమ్మడి వరండా. ఈ హద్దుల మధ్యగల మొత్తం 812 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలములో అవిభాజ్యపు మరి యు అనిర్దేశ్యపు భాగమైన 40.6 చ॥గ॥లు లేదా 33.94 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని అన్ని అనుభుక్తపు మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలు మొ॥ వాటితో సహా కలుపుకొని ఆస్తి.

స్థలం : గుంటూరు, తేది : 17-10-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,బ్యాంక్ ఆఫ్ బరోడా.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
నరసరావుపేట బ్రాంచ్, అరండలపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. ఫోన్: 89775 13909

స్వాధీనత ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) (ప్రకారం స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద **బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసరావుపేట బ్రాంచి, పల్నాడు జిల్లా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు జారీ చేసిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను 18-05-2024 తేదీన జారీచేశారు.

ఋణగ్రహీతలు/ హామీదారులు సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫల మైనందున ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలోని నిబంధనలు 8 తో చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనత తీసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించి ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులు **బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసరావుపేట బ్రాంచి, పల్నాడు జిల్లా వారి** ఛార్జీకి లోబడి ఉంటాయి.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

	ఋణగ్రహీతలు/హామీదార్ల పేర్లు మరియు చిరునామా
1	**ఎ) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా : శ్రీమతి క్రోసూరు పద్మావతి, భర్త: శ్రీనివాసరావు, నివాసం: డి.నెం. 21-6-252, 3వ వీధి, చంద్రబాబు నాయుడు కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.** **బి) బకాయిపడిన సొమ్ము : తేది.18-05-2024 నాటికి రూ.3,85,997/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)** ప్లస్ తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలైనవి. **సి) డిమాండ్ నోటీసు తేది : 18-05-2024.** స్వాధీనత నోటీసు తేది : **19-10-2024** **డి) స్థిరాస్తి వివరములు : షెడ్యూలు ఎ :** పల్నాడు జిల్లా రిజిస్ట్రేషన్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట (మునిసిపాలిటీ/ మునిసిపల్ కార్పొరేషన్) పరిధిలోని చిల కలూరిపేట రోడ్‌లో ఏరియా సర్వే నెంబర్లు : 244, 245/ఎ, 251/ఇ, 253 లోని మొత్తం విస్తీర్ణము 15.00 సెంట్ల విస్తీర్ణముగల మునిసిపల్ భూమి ఆస్తి. **షెడ్యూలు బి :** నరసరావుపేట, చిలకలూరిపేట రోడ్‌లో సర్వే నెం.251/ఇ లోని పియుఎఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల విస్తీర్ణముగల మునిసిపల్ భూమిలో 365 చ॥అ॥లలో (సమానమైన ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.బి21 లోని ఒక ఫ్లాట్ నెం.టిఎఫ్4 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 19 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. **బ్లాక్‌కు హద్దులు : తూర్పు :** ఖాళీ ప్రదేశము, **దక్షిణం :** ఖాళీ ప్రదేశము, **పడమర :** బ్లాక్ నెం.బి-20, **ఉత్తరం :** 9.0 మీటర్ల వెడల్పుగల రోడ్డు. **గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జిఎఫ్4 కి హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.జిఎఫ్-3 (బ్లాక్ నెం.బి21), **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** ఖాళీ ప్రదేశం, **పడమర :** ఫ్లాట్ నెం.జిఎఫ్-5 (బ్లాక్ నెం.బి21).
2	**ఎ) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా : సయ్యద్ మస్తాన్ బిఐ, భర్త: అహ్మద్, నివాసం: డి.నెం.15-5-22, 2వ వీధి, పనసతోట నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.** **బి) బకాయిపడిన సొమ్ము : తేది.11-05-2024 నాటికి రూ.3,80,368.94 పై॥ (అక్షరాల మూడు లక్షల ఎనభై వేల మూడు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రము)(డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)** ప్లస్ తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలైనవి. **సి) డిమాండ్ నోటీసు తేది : 18-05-2024** స్వాధీనత నోటీసు తేది : **19-10-2024** **డి) స్థిరాస్తి వివరములు : షెడ్యూలు ఎ :** పల్నాడు జిల్లా రిజిస్ట్రేషన్, నరసరావుపేట సబ్ రి జిస్ట్రేషన్, నరసరావుపేట (మునిసిపాలిటీ/ మునిసిపల్ కార్పొరేషన్) పరిధిలోని చిలకలూరి పేట రోడ్‌లో ఏరియా సర్వే నెంబర్లు : 244, 245/ఎ, 251/ఇ, 253 లోని మొత్తం విస్తీర్ణము 15.00 సెంట్ల విస్తీర్ణముగల మునిసిపల్ భూమి ఆస్తి. **షెడ్యూలు బి :** నరసరావుపేట, చిలకలూరిపేట రోడ్‌లో సర్వే నెం.251/ఇ లోని పియుఎఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల విస్తీర్ణముగల మునిసిపల్ భూమిలో 365 చ॥అ॥లలో (సమానమైన ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.బి21 లోని ఒక ఫ్లాట్ నెం.జిఎఫ్7 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 19 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. **బ్లాక్‌కు హద్దులు : తూర్పు :** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **పడమర :** బ్లాక్ నెం.బి20, **ఉత్తరం :** 9.0 మీటర్ల వెడల్పుగల రోడ్డు. **గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జిఎఫ్-8 కి హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం. జిఎఫ్-8 (బ్లాక్ నెం.బి21), **దక్షిణం :** ఫ్లాట్ నెం. జిఎఫ్-6 (బ్లాక్ నెం.బి21), **తూర్పు :** ఫ్లాట్ నెం. జిఎఫ్-2 (బ్లాక్ నెం.బి21), **పడమర :** బ్లాక్ నెం.బి20.
3	**ఎ) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా : శ్రీమతి చుండూరి యామిని, డి/ఒ: శ్రీనివాసరావు, నివాసం: ఫ్లాట్ నెం.267, బిసి కాలనీ, సత్తెనపల్లి రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.** **బి) బకాయిపడిన సొమ్ము : తేది.12-07-2024 నాటికి రూ.3,80,457.97 పై॥ (అక్షరాల మూడు లక్షల ఎనభై వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మరియు తొంభై ఏడు రూపాయలు మాత్రము)(డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)** ప్లస్ తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలైనవి. **సి) డిమాండ్ నోటీసు తేది : 23-07-2024** స్వాధీనత నోటీసు తేది : **19-10-2024** **డి) స్థిరాస్తి వివరములు : షెడ్యూలు ఎ :** పల్నాడు జిల్లా రిజిస్ట్రేషన్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట (మునిసిపాలిటీ/ మునిసిపల్ కార్పొరేషన్) పరిధిలోని చిల కలూరిపేట రోడ్‌లో ఏరియా సర్వే నెంబర్లు : 244, 245/ఎ, 251/ఇ, 253 లోని మొత్తం విస్తీర్ణము 15.00 సెంట్ల విస్తీర్ణముగల మునిసిపల్ భూమి ఆస్తి. **షెడ్యూలు బి :** నరసరావుపేట, చిలకలూరిపేట రోడ్‌లో సర్వే నెం.251/ఇ లోని పియుఎఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల విస్తీర్ణముగల మునిసిపల్ భూమిలో 365 చ॥అ॥లలో (సమానమైన ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) నిర్మించిన 3వ అంతస్తు, బ్లాక్ నెం.బి21 లోని ఒక ఫ్లాట్ నెం.టియఫ్7 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 19 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. **బ్లాక్‌కు హద్దులు : తూర్పు :** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **పడమర :** బ్లాక్ నెం.బి20, **ఉత్తరం :** 9.0 మీటర్ల వెడల్పుగల రోడ్డు. **3వ అంతస్తు లోని ఫ్లాట్ నెం. టియఫ్7 కి హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం. టిఎఫ్-8 (బ్లాక్ నెం.బి21), **దక్షిణం :** ఫ్లాట్ నెం.టియఫ్-6 (బ్లాక్ నెం.బి21), **తూర్పు :** ఫ్లాట్ నెం.టియఫ్-2 (బ్లాక్ నెం.బి21), **పడమర :** బ్లాక్ నెం.బి20.

ప్రదేశం:నరసరావుపేట, తేది :19-10-2024 సం/- చీఫ్మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసరావుపేట బ్రాంచి, పల్నాడు జిల్లా.

IN THE COURT OF THE DISTRICT JUDGE-3 & MOTOR ACCIDENT CLAIM TRIBUNAL AT OSMANABAD
Notice to show cause (General form) (Sch. I.A.H. Form 4) Exh. No. 26. M.A.C.P No. 304/2018.
CLAIM RS. 43,06,000/-/-
Deepali wd/o Shivbasappa Rachetti & others, Applicant.
V/s
Babu Fakruddin Nadiminti Shaik & other. Opponent.
To,
1. Babu Fakruddin Nadiminti Shaik NS Pedda Bashu, R/o.R/o. H. No. 1-133-A, U. Kothapalli, Tq. Dhone, District Karnool (A.P.).
WHEREAS the above named applicant Deep